# ఉరుమని పిడుగు

★ కీ॥ శే॥ పూడిపెద్ది వెంకటరమణయ్య ★

ఈ మధ్య ఏదో పత్రికలో చూశాను. ఒకానొక పెద్దమనిషి పెండ్లి మానేసి బ్రహ్మచారిగా ఉండిపోయాడట. "కారణమేమిటయ్యా" అని అడిగితే "మా అమ్మ వండినంత కమ్మగా ఏ ఆడదీ వండలేదు-అందుచేత మరి నాకు కమ్మని తిండిలేని కళ్యాణ మెందుకు? అన్నాడని.

ఉంటారు, తిండికోసం తీరాలు సాగించే వీరులూ ఉంటారు అయితే స్త్రీ గౌరవం మగవాని దృక్పథంలో వంటలకె తినదగ్గదనుండీ ఈ ఎన్నో సత్యం అమూల్యాని కిచ్చేశాడు.

ఇంటి ఆడదానిమీద ప్రేమ హెచ్చుగా ఉన్నా వంటలక్క ఉండాలి, ఆలు ఒల్లనిదయితే ఊలకూరలో ఉప్పు చాలదు. ఆమెమీద అంత కిట్టకపోయినా వంటలక్క ఉండాలి.

కచేరీలో దినమంతా చాకిరీ చేసుకుంటూ, ఇంట్లో ఉన్న ఆ నాలుగు ఘడియలూ, ఇంటావిడ వంటయింటావిడయితే, ఇక మాటాడడ మెక్కడ పొమ్మనలేక పొగ పెడుతుంది గాని-దృక్కోణం ఈ నాలుగింటిలో ప్రసరిస్తుంది కొంపకి.

ఎలాగయితేనేం, నవీనంగా వంటలక్క అవసరమయింది ఆపాటి ఈపాటి అయిదు ప్రవేశ్యానోటీలోకి వెళ్ళగల ప్రతిగృహంలోనూ దీనివల్ల, బ్రాహ్మణేతరుల 'బారు'తో నిరుద్యోగ సమస్య ప్రోద్బలించుచులా ఎక్కడికక్కడ సర్దుకుపోతూంది. అంతేకాకుండా వితంతు శరణాలయాలు తాళాలు పడిపోతున్నాయి - కొన్నిచోట్ల వితంతూద్ధారణ సంస్కరణం ఆచార్య లక్ష్యంలేకుండా అడి ఏర్పడుతూంది.

వంటలక్క అంటే ఇంటావిడకు మహాప్రేమ. వంటలక్కగానీ ఇంట ఉందంటే పండుగ పబ్బాల కయినా పుట్టింటికి వెళ్ళడాని కిష్టపడదు నవీన గృహిణి- మగనినీ వంటలక్కనీ ఓ యింట్లో విడచి వెళ్లడం అనుమానం మాతాలాగుండగా- పుట్టింటికంటె ఎక్కువ సౌఖ్యాలిక్కడే అనుభవిస్తూ ఉంటే మరి పుట్టినిల్లెందుకు? ఇలాంటి ఎన్నో లాభాలున్నాయి వంటలక్కవల్ల ఇంటావిడకి.

శ్యామలకూడా ఓ వంటలక్కను పెట్టుకుంది- అయిదారురోజులాయె- వండిన అన్నం ఏ హోటేలులోనో దొరుకుతుందిగాని వంటలక్కలు మహాప్రియమూ అతిప్రియమూను-వయస్సులో ఉండి కాస్త నీటుగా మల్లుపంచె ముసుగుతో ఉంగరాల వేళ్ళతో ఉన్న వంటలక్కను రెండుకళ్ళగా చూస్తుంది ఇంటావిడ-ఖర్చుగుడ్డలూ, కురూపంతో ఉన్న వంటలక్క పనికిరాదుగదా-ముసలిదయితే పనిపాట్లు చురుకులేకుండా చేయలేదు-ఇంత ఎంపుడుమీద వచ్చిన వంటలక్కను ఇంటావిడ చాలా జాగ్రతగా చూస్తుంది

రాజమ్మ ఎఱ్ఱగా బుఱ్ఱగా ఏ పాలిగోళ్ళదో వితంతువు-నోరూ వాయీ లేదని శ్యామల అభిప్రాయం. అనగా తినడానికి కాదు- కేకలువేసీ, లేనిపోని మాటలాడే అత్తగారి సాధింపు సాధించదని ఆమె అభిప్రాయం-ప్రాయం మాటా? తాను ఇల్లు విడచివెళితే గదా శ్యామల భయపడడానికి. ఆ ఆరురోజులకే శ్యామలకూ వంటలక్క-రాజమ్మకూ మంచి అనుకూలతా, ఓ మోస్తరు అనురాగంకూడా ఏర్పడుతున్నాయి.

శ్యామలమాత్రం చేతులు ముడుచుకొని కూర్చొనేదా ఏమిటి? వంటలక్క ఉంది సుఖపడదామని - ఆమెకు వంటసామాను లందించీ, కూడా ఉండి వండించీ, ఏమీ తగపొయ్యకుండా పారపొయ్యకుండా వేయికళ్ళతో ఆమెను కాచుకొనీ - మిగిలినది దాచీకూడా క్రీనీడలా తిరిగేది.

* ఆనందవాణి



వస్తువునకు బదులు ఇంకొక వస్తువునిచ్చి పుచ్చుకొను పద్ధతినుండి క్రమముగా మేకలు మొదలైన జంతువులను ద్రవ్యమునకు బదులుగా వాడుట ఒక పెద్ద ముందంజ అని చెప్పవచ్చును అయితే, ఈ మేకల రూపమైన ధనమును ప్రజలు హర్షింపలేదు. మేకలన్నియు ఒకే విధముగా నుండవు బక్కచిక్కిన మేకల మందయొక్కయు, ఎక్కువ తిన్నితో కూడిన మేకల మందయొక్కయు మారకపు విలువను నిశ్చయించుట కష్టతరమయ్యెను. వ్యాధి ఈ విధమైన సంపదకు నష్టము కలుగజేయుచుండెను వ్యవహారసంబంధమైన నూతన పోకడలు, యింతకంటె మేలురూపమైన ధనమును సృష్టించుటకు ప్రోద్బలపరిచెను మానవుడు లోహములను ఈ కార్యముకొరకు ఉపయోగింప నారంభించెను. ఇవి సులభముగా నాశమగునవి కావు వీని విలువ మారకుండ ఒకే విధముగా నుండును. అప్పటినుండి వ్యాపారము లన్నియు ఇనుము, రాగి, సీసము మొదలైన లోహపు కడ్డీల రూపమున జరుగుచుండెను

దినదినము తనకు కావలసిన వస్తువులను కొనుటకు ఒకమనిషి ఏదో పెద్ద లోహపు కడ్డీనో లేక పాళాలనో మోసికొని పోవలసివచ్చెను కనుక, రాబోవు కాలమునకై దాచుకొనుట లోహములను దాచుకొనుటమూలముగా జరుగుచుండెను. ధనవంతులు నిజముగా తమ సంపదయొక్క బరువుక్రింద అణగారుచుండిరి లోహములను త్రవ్వితీయు పరిశ్రమ ఎక్కువ అగుకొలది, ద్రవ్యముయొక్క విలువ తగ్గిపోవుచుండెను అధికలాభములను పొందగోరుమనుష్యులు లోహములను కత్తిరించు టారంభించిరి.


ఈ రోజులలో కొనుటగాని, దాచుకొనుటగాని అంత కష్టమైన పనులు కావు బుద్ధిమంతుడు ప్రస్తుతము డబ్బును ఖర్చుపెట్టుటకు బదులుగా దూరదృష్టితో వడ్డీకివేయును. నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటులలో పెట్టుబడిపెట్టిన ద్రవ్యము పూర్తిగా భద్రమైనదై, గడువునాటికి దానివిలువ నూటికి 50 వంతులు అధికమగును అనగా, ప్రతి రూ 10 లు, 12 సం॥ల తర్వాత రూ 15 లు అగును వడ్డీమీద ఆదాయపు పన్ను లేదు ఇప్పుడు మీరు రూ 5 ల మొదలు రూ 15,000 ల వరకు ఎంత మొత్తమునైనను పెట్టుబడి పెట్టవచ్చును కొద్ది మొత్తములను దాచుకొనువారు, అ 4 లకు, అ 8 లకు, రూ 1 యుకు నేషనల్ సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును

ముందు అవసరములకుగాను దాచుకొనుడు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను కొనుడు

ఇది జనాదరణనుపొందిన పెట్టుబడివిధానము

పోస్టాఫీసులలోను, గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారముపొందిన ఏజెంట్లవద్దను, సేవింగ్సు బ్యూరోలలోను దొరకును.

A.C. 212 T.G.

అయితే రెండో ఇబ్బంది మాత్రం లేదు-ఏమంటే మోహనరావు ప్రొద్దున్నే లేచి కాఫీ త్రాగి కచేరీకి వెళితే తిరుగా తొమ్మిదిన్నరకే ఇంటికి రావడం. భోజనం చేసి కచేరీకి వెళ్ళడం తిరుగా రాత్రిభోజనం వేళకే ఇంటికి రావడమూను.

అందుకే ఆడాళ్ళు మగనికీ కచేరీలో ఉద్యోగం కావాలని కోరుతారు కాబోలు.

అయితే మోహనరావు-ఆ భోజనం రెండుగడియలూ తలవంచుకొని భార్యతోనే తనకు కావలసినది చెప్పివేయించుకునేవాడు విస్తట్లో-అందుచేత రెండో డ్యూటీ లేదు శ్యామలకి.

అందుచేత రాజమ్మ వాళ్ల కుటుంబంలో మనిషిలాగే, ఆమెకూ, అతనికీకూడా చెల్లెలిగా వ్యవహరించుకుంటూ అలా యుగాలయినా కాలక్షేపం చెయ్యెచ్చు; కట్టా విడువా బట్టలిస్తాననికూడా చెప్పింది ఆమెతో శ్యామల - పాపం రాజమ్మ చెమ్మగిల్లిన కనురెప్పలింతేసిగా విప్పి ఆ మాటకే ఎంతో విశ్వాసం కదలించింది ముఖంలోనూ హృదయంలోనూ కూడాను.

నిజమే! ఏనాడాయో పెనిమిటి లేదు రాజమ్మకు-తలిదండ్రుడు లానాడే అంతరించేరు-అలాటి రాజమ్మలో ప్రేమ గట్లు దాటి ప్రవహిస్తుందంటే ఆశ్చర్యమేముంది-ఇన్నాళ్ళు తాను ప్రేమించదగిన వ్యక్తి శ్యామలలో కుదిరింది.

అంతా బాగానే ఉంది-ఆరురోజులయితేనేం ఆరుగడియలయితేనేం-మనిషి నాడెం తెలీదూ! అన్నమంతా పదును చూడాలా? ఒక్క మెతుకు నొక్కిచూస్తే చాలదూ? అనుకునేది వంటలక్క రాజమ్మ - ఆ భావిసౌఖ్యం తలచుకొని-అమ్మనూ అయ్యనూ. ఆ నాటిభర్తనూకూడా విస్మరించింది-వియోగభారం ఈ ఆనందసాగరంలో ఉప్పుమూటలాగు కరిగిపోతూంది.

"ఈవేళ ఆదివారం రాజ్యం! నీదే రాజ్యం-సావకాశంగా వండు-ఆయనకు కచేరీ తొందర లేదులే."

పందిట్లో మడిబట్ట లారకడుతూన్న రాజమ్మ ఎత్తిన చేయి ఎత్తినట్టే ఉంచి శ్యామల ముఖం మానంతో నిండిన కన్నులతో చూచి చిరునవ్వొలికించి పిండివంటలా ఏమేనా? వంట ఆలస్యమేలా అంది.

శ్యామ: కావాలంటే పిండివంట ఏదేనా నీ కిష్టమయినది చెయ్యి-అన్ని పిల్చా వినిరించి ఇంట్లో ఉంచేను.

రాజమ్మ గిట్టార్చింది-బట్టారగట్టి యీవలకు వచ్చింది-ఏవో వంటవిషయకమయిన గొప్పలూ. కూష్పలూ కొంతసేపు మాటాడుకున్నారు యజమానురాలూ, రాజమ్మాను.

అన్నం కుతకుత ఉడుకుతూండి రాజమ్మ హృదయం తపతపలాడుతూంది-"నిజమే! జోగయ్య సిద్ధాంతి నా జాతకం చూచి నాకు మున్ముందు రాజయోగముందన్నాడు - మూడేళ్ళనాడు ముండమోసిన దిక్కుమాలిన ముండను నాకు రాజయోగమేమిటనుకున్నాను - ఔను రాజయోగం కాదా మరి- "రాజ్యం! నీదే రాజ్యం" అని శ్యామలమ్మ అనగానే రాజయోగం మాట నాకు దడక్కున జ్ఞాపకమొచ్చింది" అనుకుంటూ త్రుళ్ళిపడి వెనుకకు చూచింది అన్నం వారుస్తూ.

ఈమె కన్నవిధాలా ఈ వేళ స్వేచ్ఛను-శ్యామలమ్మ మేడమీదికి వెళ్ళింది భర్త సన్నిధానానికి-ఈ వేళ ఆమెకు ఆటవిడుపూ.

చాలా శ్రద్ధగా పనిచెయ్యాలి ఎన్నీ రుచిగా కూచినట్టు వండాలి-నలపాక భీమపాకాలని మగాళ్ళవంటలకే ప్రసిద్ధి-స్వతంత్రా వంటే పనిగా చేస్తూన్న ఆడాళ్ళకే ప్రసిద్ధి లేదు-దమయంతీ పాకం, ద్రౌపదిపాకం అనకూడదూ? కీర్తి మగాళ్ళకీ, అపకీర్తి ఆడాళ్ళకీని ఇటుపయిని అందరూ నా పేరు చెప్పుకొనేటట్టు వండుతాను. పేపర్లూ, పత్రికలూ లేని ఆ రోజుల్లోనే వంటయింటివార్తలు పైని పడ్డాయిగదా! అన్ని పరికరాలూ ఉన్నాయి-పత్రికలకు వ్రాయగలిగిన మా శ్యామలమ్మ ఉంది పాకశాస్త్రరహస్యాలు వెల్లడించే ఆడాళ్ళపత్రిక ఉంది. రాజ్యంపాకం అనే శీర్షికతో అంతేసి అక్షరాలతో అచ్చువేయిస్తుంది మా శ్యామలమ్మ.

కూం చుంయిచుంయిమనేటట్టు కుమ్ముతూంది భావిని రంయిమని కదుపుతూంది అన్ని పదార్థాలూ అతి రుచికరంగా తయారుచేసింది. అన్నంతప్ప తక్కినవన్నీ రుచిచూచింది అంత పిసరో ఇంత పిసరో నోటిలో వేసికొని-ప్రతివస్తువూ, ఆమె నోటిలో ఊటల జొత్తానాలు కదలించింది ఆకలిని రేపి భక్ష్యాసక్తి ధిక్కారం కూడా కల్పించింది

# వ్యాసకర్తలకు:

★

- రచనాభ్యాసంగానికి మీరు క్రొత్తవారే కావచ్చు. ఐనా లోకానికి తెలపవలసిన కొన్ని క్రొత్త విషయాలు మీలో ఊరకలువేస్తూ వుండి వుంటాయి. కాబట్టి ఎట్టి సంకోచమూ లేకుండా ఉత్సాహంతో ప్రయత్నించి మీ రచన మాకు పంపండి. ఏమాత్రం బాగున్నా సవరించి ప్రచురించడానికే సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాము.
- హాస్యప్రధానమైన వ్యాసాలకు ఆనందవాణి ప్రాధాన్యమిస్తుంది.
- తప్పనిసరి ఐతేకాని రచనలలో ఇంగ్లీషు పదాలు వాడకూడదు.
- వినోదము కలిగించే విజ్ఞానదాయకమగు చిన్న చిన్న రచనలయితే వేగంగా ప్రకటింప వీలవుతుంది.
- క్రొత్త సమస్యలకు సంబంధించి, ప్రసాదమైన హాస్యధోరణిలో ఉంటే తప్ప పద్య వ్యాసములు పంపవద్దు.
- ప్రతి వ్యాసంతోనూ మూడుకాన్ల పోస్టు బిళ్లలు పంపితేనే ప్రకటించే పక్షాన తెల్పడానికీ, నచ్చకపోతే వాపసు చేయడానికీ వీలవుతుంది. కార్డులు జతపర్చవద్దు.
- ప్రతివ్యాసంపయినా వ్యాసకర్త పూర్తి చిరునామా ఉండాలి.
- సరసమయిన ఊహాలు కల్గి, వినోదింపజేసే వ్యంగ్యచిత్రాలనుకూడ ప్రచురణకు పంపవచ్చు.
- రచనలు, చిత్రాలు వ్యక్తుల పేర గాక— 'ఆనందవాణి' సంపాదకునకు 12 తంబుశెట్టి వీథి, పోస్టుబాక్సు నం. 1588 మదరాసు-' అని వ్రాయాలి. లేకుంటే వ్యాసపరిశీలనము ఆలస్యము కావచ్చు.

—సంపాదకుడు

వంటచేసి ప్రొయ్యి ఆరిపి-దేవుడు పెట్టెమీద దీపం పెట్టి పిల్లయెలుగుతో అతిమృదువుగా శ్యామలమ్మను పిలిచింది రాజ్యం.

వంట పూర్తి అయిందని భర్తతో చెప్పి వానిని మడికట్టుకొమ్మని శ్యామల వచ్చింది క్రిందికి- తినే వాడొక్కడు వడ్డించేవాళ్ళిద్దరూను.

మోహన్ తాపీగా చప్పరిస్తూ లొట్టలువేస్తూ వంటకాల రుచులు పరీక్షించి లోలో మెచ్చుకుంటూ సంతుష్టికరంగా భోజనంచేసేడు. నడుమ నడుమ భార్యతో సమయానుకూలంగా సరాగాలాడుతున్నాడు. "ఇది తినిచూడూ ఎంత బాగుందో" అని ఉన్నటిలోనూ కొంచెం కొంచెం విస్తరంటలో భార్యకోసం విడిచిపెడుతూ చాలా ఆనందంగా భోంచేసేడు మోహనుడు.

ఆదివారంకూడా ఆటవిడుపెరుగని గుమాస్తా ఉద్యోగమే మోహనునిది. అయితే వాని ధర్మమా అని గాఢమయిన క్రైస్తవమతస్థుడు చిన్నకలక్టరుగా రావడంవల్ల ఆదివారంపనికి అంత్యవచ్చింది. ఆదివారంనాడు కచేరీతలుపు తీస్తే జరిమానా వేస్తానని అర్డరువేసేడా ధర్మరాజు. అందుచేత జన్మానికల్లా శివరాత్రిలాగు నిజమయిన ఆటవిడుపు దొరికింది మోహనునికి. పండుగలాగుంది.

ప్రొద్దుటల్లా భార్యతో ముచ్చటలూ, రుచులెరిగి కడుపునిండా భోజనమూను. త్రేవ్రమని త్రేచుకుంటూ తుండుగుడ్డతో చేయి ఒత్తుకుంటూ, సంతుష్టితో సగర్వంగా నోట నాలుక దొర్లించుకుంటూ నిండుగా మేడెక్కేడు. కొంతసేపు విశ్రమిద్దామా అనుకున్నాడు గదిలో పరచి సిద్ధంగాఉన్న ప్రక్కవైపు చూచి ఈ ఒక్క గడియా కన్నుమూసికొంటే ఎలాగని తలయూచేడు తడిపొడి తుండుగుడ్డ తలుపురెక్కమీద అరవేసి.

గది అంతా కలయచూచేడు. మగవాడే కున్న తాలనుభవించినా చిన్నతనంలోనే-అప్పుడే బాగుండేది. మా జానకిరామ్‌దగ్గ పరుపుమీద కూర్చున్నవాడు దిగ్గన లేచి అద్దాలబీరువా వైపు నడచేడు. బీరువాలో తన బట్టలూ, ఒక అరలో శ్యామల బొమ్మలూను.

మీదికి చూసేడు చిరునవ్వుతో. అదో విధమయిన అమాయికపు టానందంతో తల పంకిం

చేడు. కుర్చీ తెచ్చి బీరువా దగ్గరగా వేసి దానిలో నిలచి బీరువామీద పెట్టి ధూళి దులిపేడు మాసికతో కొంతా చేతితో కొంతాను ఆ పెట్టె రెండుచేతులా తాపీగా దించేడు దానితో కూడా కుర్చీ దిగి పరుపుమీద కూర్చొని, ఆ పెట్టె మూత తీసి అతిపదిలంగా దానిని పైకి తీసేడు

"ఆనాడు కొన్నాను అప్పటి సగదాలే పోయాయి. చాకిరీ చాకిరీ" అంటూ హార్మనీ దులుపుతున్నాడు. రీడ్లు నొక్కి పలికించేడు పులకించేడు. గానమాధుర్యానికి తాను కడచిన దినాలు తలచుకొని. అన్ని రీడ్లూ నొక్కి హంసధ్వని స్వరాలు జ్ఞాపకం చేసుకున్నాడు. "వాతాపి గణపతిం" వాయించేడు కుంటుపడ్డ వ్రేలిండకతో సాధకం నెమరువేసేడు.

"అబ్బో స్వరమంతా వచ్చింది. మరచిపోలేదు. వ్రేళ్ళూ పొటుదేరలేదు. సుళువుగానే తూగే సంగతులు" అనుకొని తనలో తానే ఉబ్బిపోయాడు. ఏదో కన్నడపు పాట చిన్నప్పుడు నేర్చుకున్నదే ఒకటి రెండుచోట్ల స్వరలోపమయినా మొత్తంమీద మరచిపోకుండానే రెండు మూడు చరణాలూ సాగించేడు. "బలే! ఆనందసమయం! అనుభవ సమయం శ్యామలకు హార్మనీ వాయించడం రానేరాదు ఆరేళ్ళ క్రిందట తీసేను. అలా పడిఉంది ఇన్నాళ్ళాయీ ఈమూలను ఆ పెట్టె. ఆమె కిష్టమూ శ్రద్ధా లేదుగాని "గానకల్పతరువు" దగ్గరపెట్టుకొని "కృతిదర్పణం" చూస్తూ రీడ్లు నొక్కితే ఈపాటికి ఆమె నాకంటె బాగా వాయించగలిగి ఉండును. మనవాళ్ళకి కళాభిరుచి తక్కువ. అందులోనూ శ్యామల. అయితే ఒకటి. నేనెప్పుడూ హార్మనీ ఆమెదగ్గర వాయించి ఇది ఇదీ అని చెప్పలేదు అందుచేత దానిలో మజా ఆమెకు తెలిసిందికాదు. ఈవేళ గాన కాలక్షేపం చేసి ఆనందించాలి ఆమెకు గానమాధుర్యం చవి చూపాలి" ఇలా ఆలోచించుకుంటూ ఎన్నో పాటలు ఇదివరకు తాను నేర్చుకున్నవి పలికిస్తున్నాడు. సంచికట్టయిపోతూంది. శ్యామల రాదు.

హార్మనీ రెండుచేతులా పట్టుకొని దిగ్గన లేచేడు మోహనుడు. మేడ మెట్లు దిగేడు హార్మనీ భారంతో కూడా అడుగులాని ఆగివేస్తూ. మెల్లగా "సా సరిరి" అంటూ భోజనాల యింట్లోకి వచ్చేడు.

శ్యామలకు మగని విస్తట్లో వడ్డించి చేయవగా వేరే విస్తరిలో ఆమె వడ్డించుకుంది రాజమ్మ. శ్యామల చేతిమీద తలవంచికొని నెయ్యి వడ్డిస్తూన్న రాజమ్మ ఉలిక్కిపడి తలయెత్తి ద్వారంవైపు చూచింది మోహనరావూ హార్మనీపెట్టె ఆమె కంటపడ్డారు సగం సిగ్గుతో, సగం భయంతో, సగం మర్యాదతో, సగం ఆదుర్దాతో ఆమె అవ్వలివైపు త్రిప్పేసుకుంది.

"శ్యామ్! ఇన్నాళ్లకు తీసేను. ఆ నాటి హార్మనీ— వాయిస్తాను వింటావా?" అంటూ శ్రుతి గదించేడు. భోజనాలింటి గుమ్మంలో తిష్ఠ వేసేడు.

రాజమ్మ తెల్లబోయింది - ఆ శ్రుతి ఆమెకు కటువుగా వినబడింది-ఏదో వికారం ఆమె నిలువునా కదిలించింది- ఆ పెట్టె పలకడం మానేస్తే బాగుండుననుకొని జాలిగా ప్రార్థనాపూర్వకపు ఆశు చూపులతో ఆ పెట్టెవైపల్లా చూచింది-గోడకు చేరబడిపోయి రాజమ్మ.

ఆమె వైఖరిచూచి శ్యామల మగనిని హార్మనీ ఆపి వెళ్ళమందామనుకుంది-ఏదో అంది-ఆ హార్మనీ బంయిలో ఆ మాట వినబడలేదు-అకడదేపనిగా తలవంచికొనే హార్మనీ రీడ్లు నొక్కుతూ అదేదో పలికిస్తున్నాడు.

"అయ్యో! ఏదో గాభరాలాగు భగభగా జ్వలించింది రాజ్యంలో-రాజ్యం ఏదో భీభత్స ప్రదేశంలో ఎవరో ఈడ్చుకొని పోతూన్నట్టు రోదనం చేస్తూంది. లోలో-నిలబడలేకపోయింది- ఆ ఉండికొన్న పదార్థాల మాట మరచిపోయింది- భరించలేని వేదనపాలయినట్టయింది.

అతను రీడ్లు నొక్కుతూఉంటే ఆమె కళ్లు దుర్భరంగా మెలిపెడుతూన్నట్టయింది-నిలువలేకపోయింది. ఆమెకు చెవులు చిల్లులుపడుతూన్నట్టు, కళ్ళు చీకటి క్రమ్మినట్టు శరీరం పీకిపోతూంది- "భోజనం లేదు భాజనం లేదూ బ్రతికుంటే బలుసాకం"టూ వంటయింటిలోనుండి పెరట్లోకి వెళ్ళిపోయింది రాజమ్మ.

"అన్నం పెట్టించలేదండీ- అందాకా మేడమీదే వాయిద్దురూ ఆ పాట" అంది శ్యామల.

అంతా గాలివాన వెలిసినట్టయింది- ఆ కాస్త మోహనుడు మబ్బు మేడలో క్రుంగుకుపోయింది.

శా లాజ్యం! రాజ్యం! ఏదీ రాజ్యం!

---

* ందవాణి